వేగవంతంగా రహదారుల భూసేకరణ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రాధాన్యతను గుర్తించి భూసేకరణ, పరిహారం చెల్లింపులు చేపట్టి రహదారుల నిర్మాణాల వేగవంతానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్డు రవాణా, ఆర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్.ప్రద్యుమ్న సూచించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుంచి రాష్ట్ర రోడ్డు రవాణా, ఆర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టరేట్లోనే స్పందన వీడియోకాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ పి.బసంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ భూసేకరణ, పరిహారాల చెల్లింపు పూర్తి చేసి ప్రారంభంకాని రహదారులను ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి చేరుకునేందుకు అన్ని వైపుల నుంచి రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు జిల్లాకేంద్రం మీదుగా నాలుగు లైన్ల రహదారికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు. ఇందుకు సంబంధించి భూ సేకరణ కార్యక్రమం వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

పకడ్బందీగా రీసర్వే : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

డా॥వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద జిల్లాలో 461 గ్రామాల్లో 333 గ్రామాల్లో డ్రోన్ ద్వారా రీ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం నాడు విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుంచి భూరక్ష పథకం, రీసర్వే తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో సత్యసాయి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ బసంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ చేతన్, డిఆర్‌ఒ కొండయ్య, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో రీసర్వే పనులు త్వరితగతిన చేపట్టేలా అన్ని రకాల చర్యలూ తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 26 గ్రామాల్లో 7 గ్రామాలకు సంబంధించి ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్పీఎం) ప్రింటింగ్ కూడా వచ్చిందన్నారు. మిగిలిన గ్రామాల్లో ప్రింటింగ్ ప్రక్రియ జరుగుతోందన్నారు. జిల్లాలో 24 గ్రామాలకు విలేజ్ మ్యాప్‌లు వచ్చాయన్నారు. గ్రౌండ్ టు థింగ్‌కు సంబంధించి 4 గ్రామాల్లో ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. రీ సర్వేకు సంబంధించి అన్ని ప్రక్రియలను జనవరి 15వ తేదీ లోపు పూర్తి చేసేందుకు అన్ని విధాలా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

పురంలో ప్లాస్టిక్ మాఫియా..!

- ◆ అమ్మకానికి అధికార పార్టీ అండదండలు
- ◆ టన్నులకొద్దీ పట్టుబడుతున్నా తగ్గని వ్యాపారం
- ◆ ఓ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో 2 టన్నులు స్వాధీనం

ప్రజాశక్తి -హిందూపురం

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి తీరని నష్టం వాటిల్లుతోందన్న ఉద్దేశంతో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు, వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఇదే నేపథ్యంలో హిందూపురం పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుస్తామని నాయకులు అధికారులు జోరుగా ప్రకటనలు చేస్తున్నారు. ఆచరణలో మాత్రం ఇది కన్పించడం లేదు. హిందూపురానికి ప్లాస్టిక్ కవర్లను హైదరాబాద్ నుంచి తెప్పించి విక్రయించే వ్యాపారుల ముఠా చేలరేగిపోతోంది. హిందూపురం పరిసర ప్రాంతాలకే కాదు కర్ణాటకకు సరఫరా చేస్తున్నారు. సచివాలయాల పర్యావరణ కార్యదర్శులు ఇటీవల ప్లాస్టిక్ నియంత్రణపై దృష్టి సారించి తనిఖీలు చేస్తున్నారు. బందాలుగా ఏర్పడి పట్టణంలోని దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నారు. కిలో, అరకిలో పట్టుబడుతుండటం, వారంతా చిరు వ్యాపారులు కావడంతో ప్లాస్టిక్‌ను తెప్పించే బడా వ్యాపారులపై సిబ్బంది దష్టి సారించారు. పట్టణానికి ప్లాస్టిక్‌కు తెప్పించి నిల్వ ఉంచిన మూడు దుకాణాలను ఇటీవల గుర్తించి దాడులు చేశారు. ఒక్కో చోట ఏకంగా రెండు టన్నుల వరకు ప్లాస్టిక్ కవర్లు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని కార్యాలయానికి తరలించారు. ఇక పట్టణానికి ప్లాస్టిక్ కవర్లు రావనుకున్నారు. అయితే అక్కడే అధికార పార్టీ నాయకులు చక్రం తిప్పారు. రెండు టన్నుల ప్లాస్టిక్ పట్టుబడినా అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో నామమాత్రంగా రూ.5 వేలు, రూ.10 వేలు జరిమానా విధించి వదిలేశారు. ఇటీవల

అధికారులు స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లు

పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఓ దుకాణంలో టన్నుకుపైగా ప్లాసిక్ పట్టుబడినా నామమాత్రపు జరిమానా వేశారు. పట్టణ నడిబొడ్డున ఓ లాడ్జిలో

పట్టుబడిన ప్లాస్టిక్ కవర్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్ అధికారులు

ఒక్కటిన్నర టన్ను కవర్లు పట్టుబడినా చర్యలు లేవు. దీంతో వ్యాపారులు మరింత రెచ్చిపోతున్నారు. హైదరాబాదు నుంచి ప్రత్యేక వాహనాల్లోనే కాకుండా ఏకంగా ట్రాన్స్‌పోర్టు సర్వీస్ వాహనంలో టన్నులకొద్దీ ప్లాస్టిక్‌ను తెప్పిస్తున్నట్లు తెలుస్తోంది. రాత్రికిరాత్రే వాటిని రహస్య స్థావరాల్లోకి చేరుస్తున్నారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని ఓ ట్రాన్స్‌పోర్టు సర్వీస్ కార్యాలయంకు లగేజీ వాహనం వచ్చింది. దీని నుంచి ప్లాస్టిక్ కవర్లు ఉన్న సంచులను దించుతుండగా ఓ సంచి పగిలిపోయింది. దీంతో కవర్లు బయటకు కనిపించాయి. ఇది గుర్తించిన ఓ పారిశుధ్య కార్మికుడు సచివాలయ పర్యావరణ కార్యదర్శికి సమాచారం ఇచ్చాడు. వెంటనే సచివాలయ అధికారులు ట్రాన్స్‌పోర్ట్ సర్వీసు కార్యాలయంపై దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏకంగా రెండు టన్నులకుపైగా కవర్లు పట్టుబడ్డాయి. అంతలోనే అధికార పార్టీ నాయకుడు ఒక్కరు ఫోన్ చేసి వాటిని వదిలేయాలని పర్యావరణ కార్యదర్శులకు సూచించారు. స్వాధీనం చేసుకున్న కవర్లను అప్పటికే కార్యాలయానికి తరలించామని ఇప్పుడు తామేమీ చేయలేమని, ఉన్నతాధికారులతో మాట్లాడుకోవాలని సచివాలయ సిబ్బంది ఆ నాయకుడికి చెప్పారు. చివరకు మున్సిపల్ అధికారులు రెండు టన్నుల ప్లాస్టిక్ కవర్లు ట్రాన్స్‌పోర్టు కార్యాలయం నుంచి పట్టుబడితే అవి ఎవరివో తెలియదని, కేవలం రూ.10 వేలు జరిమానా విధించి, చేతులు దులుపుకున్నారు. ఈ తతంగం వెనుక అధికార పార్టీ ప్రజాప్రతినిధి బంధువే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. ప్లాస్టిక్ విక్రయాల ముఠాపై కేసులు పెట్టి రూ.లక్ష జరిమానా విధించడానికి అవకాశం ఉన్నా అధికార పార్టీ నేతల ఒత్తిడితో అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోనట్లు తెలుస్తోంది. ఇలా నామమాత్రపు చర్యలతో పట్టణం ప్లాస్టిక్ రహితంగా ఎలా అవుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నిబంధనల మేరకు పరిహారం

ఆర్డీవో తిప్పేనాయక్

ప్రజాశక్తి-బత్తలపల్లి

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో తిప్పేనాయక్

జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జాతీయ రహదారుల సంస్థ నిబంధనల మేరకు నష్టపరిహారం అందించన్నుట్లు ఆర్టీఓ తిప్పేనాయక్ తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ యుగేశ్వరీదేవి ఆధ్యక్షతన భూములు కోల్పోతున్న రైతులతో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ మండలంలో 6 పంచాయతీ గ్రామాల రైతులు భూములు కోల్పోతున్నారన్నారు. వీరందరికీ నోటిఫికేషన్ ఇచ్చిన రోజు నుండి గడిచిన 3 సంవత్సరాల కాలంలో రిజిస్ట్రేషన్ జరిగిన సమయంలో ఉన్న రేటు ఆధారంగా పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. భూమితో పాటు చెట్లు, బోర్లు, బావులు, ఏవైనా నిర్మాణాలు ఉన్నా వాటికి కూడా ఆయా శాఖల నివేదిక ఆధారంగా ధర నిర్ణయిస్తారన్నారు. రెండు రోజుల్లో ఏ ఊరిలో ఎంత రేటు నిర్ణయించింది తహశీల్దార్ కార్యాలయంలో తెలుసుకోవచ్చన్నారు. హైవే నిర్మాణంలో జాయింట్ కలెక్టర్‌కు అథారిటీ ఉంటుందన్నారు. ఆయన నిర్ణయించిన ధర రైతులకు అందివ్వనున్నట్లు తెలిపారు. అయితే దేశానికి అన్నం పెట్టే రైతుకు తక్కువ చేయకుండా, మరీ రైతులు ఆశించినంత కాకుండా రిజిస్ట్రేషన్ విలువ, మార్కెట్ విలువలను బేరీజు చేసుకుని పరిహారం ఉంటుందన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామంలోని ఐదుగురు రైతులు కలిసి అభ్యంతరాలను అర్జీ ద్వారా కలెక్టర్‌కు విన్నవించుకోవాలన్నారు. ఇందుకు రైతులు స్పందిస్తూ తమకు తల్లిదండ్రులతో సమానమైన భూములను ప్రభుత్వానికి తక్కువ ధరకు ఇచ్చుకోలేమన్నారు. అలాగని ప్రజలకు అవసరమైన రోడ్లు నిర్మాణానికి భూములు ఇవ్వలేమని చెప్పలేమన్నారు. మార్కెట్ విలువను ఆధారం చేసుకుని పరిహారం అందించాలన్నారు. అలాగే రహదారి వచ్చే భూముల్లో పైపులైన్లు ఏర్పాటు చేసుకున్నామని వాటికి పరిహారం అందించాలని కోరగా పైపులైనుకు ఇవ్వలేమన్నారు. ఈ కార్యక్రమంలో హైవే అథారిటీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ధనలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ బయపరెడ్డి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో డిసెంబర్ 29 నుంచి 31వ తేదీల్లో అధ్యయనం పోరాటం నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఆశయ సాధన ఎస్ఎఫ్ఐని స్థాపించారన్నారు. అలాగే అందరికీ ప్రభుత్వమే ఉచిత విద్యను అందించాలని, చదువుకున్న ప్రతి ఒకరికీ ఉద్యోగావకాశాలు కల్పించాలన్న డిమాండ్‌తో నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, హర్షకుమార్, మహేష్, అభి, భగత్, అజయ్, వెంకీ, తేజ, బాబా, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న చేస్తున్న సిపిఎం నాయకులు

రాయలచెరువును శుభ్రం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని రాయల చెరువును వెంటనే శుభ్రం చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. రాయల చెరువులో దాదాపు 2వేలకుపైగా చేపలు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. దీంతో సిపిఎం బృందం గురువారం చెరువును పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కలుషితం వల్లే చెరువులో చేపలు మృత్యువాత పడ్డాయన్నారు. చేపలు మృతిచెందడంతో దుర్వాసన వెదజల్లుతూ మరింత కలుషితం అయిందన్నారు. ఈ నీటిని తాగిన పశువులు ప్రాణాపాయ స్థితిలోకి వెళు న్నాయన్నారు. అలాగే అధికారులు స్పందించి చేపలు ఎందుకు చనిపోయాయో కారణాలను కనుగొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, మండల నాయకులు లక్ష్మీనారాయణ, రామచంద్ర, శనగనపల్లి గోవింద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల మృతి విచారకరం

జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి

ప్రజాశక్తి-పెనుకొండ

కార్యకర్తల మృతికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సభలో తొక్కిసలాట జరిగి 8 మంది కార్యకర్తలు మృతిచెందడం విచారకరమని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ టిడిపికి కార్యకర్తలే వెన్ను, దన్ను అన్నారు. అలాంటి కార్యకర్తలు మృతిచెందడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే గాయపడిన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహయాదవ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహలు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చిన వెంకటరాముడు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు చిన్నప్పయ్య పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, మండల కన్వీనర్లు సిద్ధయ్య, సిద్ధలింగప్ప, పార్లమెంట్ అధికార ప్రతినిధి రఘువీర్‌చౌదరి, ఉపాధ్యక్షుడు రామలింగం, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి పాలడుగు చంద్ర, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి హుజూర్ ఉల్లాఖాన్, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి జావేద్, పట్టణ ప్రధాన కార్యదర్శి వలీ పీర్,పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలు నాయక్, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీహరి, శ్రీనివాసులు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెద్దన్న, కార్యదర్శి గొల్ల నాగరాజు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్, మైనార్టీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వాజిద్, మండల రైతుసంఘం అధ్యక్షుడు పోతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు భూములు ఇచ్చేంత వరకూ పోరాటం

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

ప్రజాశక్తి-మడకశిర

ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు తిప్పేస్వామి

పరిశ్రమల స్థాపన పేరుతో రైతుల నుంచి తీసుకున్న భూములను తిరిగి రైతులకు ఇప్పించేందుకు టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆపార్టీ టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. గురువారం మండలంలోని సి.కోడిగేపల్లిలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉండే రైతులు భూములను సెజ్‌ల పేరుతో తీసుకుని ఏళ్లు గడుస్తున్నా ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయలేదన్నారు. అలాగే యువతకు ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపానపోలేదన్నారు. అంతేగాకుండా అప్పట్లో తక్కువ ధరకు తీసుకున్న భూములను ఇప్పుడు ఎక్కువ ధరకు అమ్మకానికి పెట్టడం బాధాకరమన్నారు. వెంటనే రైతులకు భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇకపోతే పరిపాలనలో జగన్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, కల్లుమరి క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, ప్రధాన కార్యదర్శి రంగేగౌడ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, టిడిపి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, క్రిష్టప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారాయుడు, రిటైర్డ్ ఇంజినీర్ మల్లికార్జున, రామకృష్ణ, సి.కొడిగేపల్లి పంచాయతీ నాయకులు, పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : రాష్ట్రంలోని ప్రజలు పండుగలు జరుపుకోలేని పరిస్థితిలో ఉన్నారని టిడిపి నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని 4వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా వైసిపి అధికారంలోకి వచ్చాక పెరిగిన నిత్యావసర ధరలు, విద్యుత్ బిల్లులు, ఆర్టీసీ ఛార్జీలు విపరీతంగా పంచారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు క్రిస్మస్, సంక్రాంతి కానుకలు, రంజాన్ తోఫాలాంటి పథకాలు ఇచ్చి పండుగను సంతోషంగా జరుపుకోవడానికి దోహదపడ్డారన్నారు జగన్ అధికారంలోకి రాగానే ఆ పథకాలన్నీ రద్దుచేసి నిరుపేదల కడుపుకొట్టారని ఆరోపించారు. అనేక కారణాలు పెట్టి సంక్షేమ పథకాల్లో కోతలు కోస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏ ఒక్కరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రానున్న రోజుల్లో టిడిపిదే అధికారం అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి అంబటి సనత్, హిందూపురం పార్లమెంట్ సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ తోట వాసుదేవ, టిడిపి నాయకులు గోసల శ్రీరాములు, నబీరసూల్, పుటపర్తి ప్రభాకర్, జయలక్ష్మీ, లోకేష్, నబీరసూల్, ఫకృద్దీన్, కరెంటు ఆదినారాయణ, ఐటిడిపి నాయకులు చెలిమి శివరాం, కుళాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం 4వవార్డులో నిర్వహించిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ఓబులదేవరచెరువు : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మిట్టపల్లి పంచాయతీలో ఉన్న మిట్టపల్లి, గాజుకుంట్లపల్లి, మల్లాపల్లి తదితర గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విడతలవారీగా మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం అన్నిరంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత చాలా ఇబ్బందులు గురువుతున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యవంతులుగా చేసి రాబోయే కాలంలో టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, నిజాం, డాక్టర్ జాకీర్‌అహ్మద్, బడిసం రామాంజనేయులు, షాను, ఆరీఫ్‌ఖాన్, సౌదీ నాగరాజు, పీట్ల సుధాకర్, నిజాం, అంజినప్ప, గంగాద్రి, చంద్రాయుడు, ఇర్షాద్, కంచి సురేష్, ఓబుల్‌రెడ్డి, కొండే ఈశ్వరయ్య, జయ చంద్రారెడ్డి, షబ్బీర్, చాంద్‌బాషా, అంజన్‌రెడ్డి, శంకర్, అబ్బులు, అఖిల, రాజారెడ్డి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు..!

◆ ఇళ్ల పట్టాలు ఇవ్వకుంటే ప్రభుత్వ పతనం ఖాయం ◆ మహాధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కలెక్టరేట్ వద్ద మహాధర్నాలో ప్రసంగిస్తున్న వి.రాంభూపాల్

కనీసం ఉండేందుకు ఇళ్లు కూడా ఇవ్వకుండా పేదలను విస్మరిస్తూ పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదని అనంతపురం సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ హెచ్చరించారు. జిల్లాలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు నిర్మించాలని, సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పేదలపాదయాత్ర శుక్రవారం ముగిసింది. ముగింపు సందర్భంగా కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య అధ్యక్షతన నిర్వహించిన మహాధర్నాలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మద్దతు తెలిపారు. వీరితో పాటు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.క్రిష్ణమూర్తి, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, తరిమెల నాగరాజు, ముస్కిన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇళునిర్మించి, తాళాలు చేతిలో పెడతామంటూ నమ్మబలికిన ముఖ్యమంత్రి మాటలు నాలుగేళ్లు కావస్తున్నా ఆచరణకు నోచుకోలేదన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాటలు అధికరంలోకి వచ్చాక ఆచరణకు నోచుకోలేదన్నారు. నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలేస్తే అర్ధరాత్రికే పోలీసులు గద్దల్లా వాలి గుడిసెలు పీకేసి, కాల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 జనవరిలోగా ఇళ్ల పట్టాలు, సాగు భూములకు పట్టాలు ఇవ్వని పక్షంలో ప్రజలందరినీ కలుపుకుని తామే ఆ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెడతామని తెలియజేశారు. పశ్చిమరాయలసీమ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో పేదల కోసం పని చేసే ప్రభుత్వాలు లేవన్నారు. సెంటూ భూమి ఇవ్వడానికి ప్రభుత్వాలకు చేతులు రాకపోవడం విచారకరం అన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న ఎర్రజెండా వామపక్షాల పోరాటాలకు మద్దతుగా ప్రజలు నిలిచి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను తిప్పి కొట్టాలన్నారు. మహాధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవో తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూల్, కదిరి రూరల్ మండలం, కుమ్మరవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యంగా అమ్మఒడితోపాటు ఎన్నో పథకాలను తీసుకొచ్చి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి అమర్నాథ్‌రెడ్డి, జడ్పిటిసి రాధాబాయి, మండల కన్వీనర్ ప్రకాష్, కౌన్సిలర్లు గిరిజమ్మ, రంగారెడ్డి, బొబ్బిలి రవి, అగ్రి బోర్డు మెంబర్ సుధీర్ రెడ్డి, టెంపుల్ కమిటీ ఛైర్మన్ గోపాలకృష్ణ, సర్పంచులు రాఘవేంద్ర, మణికంఠ నాయక్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్, కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నాగరాజు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బుక్కపట్నం : విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మారాల పాఠశాలలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడం కోసమే ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆదినారాయణ, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, విద్యా కమిటీ ఛైర్మన్ శ్యామలానాయక్, సహకార సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి, అగ్రి అడ్వైజరీ ఛైర్మన్ వెంకట్‌చౌదరి, వైసిపి నాయకులు శ్రీనాథ్‌యాదవ్, రమణాచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండలం కేంద్రంలోని నీలం సంజీవ్‌రెడ్డి ఓరియంటల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్సీ మొహమ్మద్ ఇక్బాల్ గురువారం టాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే సిరివరం పంచాయతీలో సర్పంచి నేత్రవతి మండల వ్యాప్తంగా 650 టాబ్‌లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, సర్పంచి ఆదినారాయణ, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచులు మంజునాథ్, వసుంధర, వైస్ ఎంపిపిలు ఆంజనరెడ్డి, నీలావతి, తహశీల్దార్ బాబు, ఎంఇఒ నాగరాజునాయక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

నేడు ద్విచక్రవాహనాల వేలంపాట

ధర్మవరం టౌన్ : వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను సెబ్, వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలంపాట నిర్వహించనున్నట్లు వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం గురువారం ఒక ప్రకటనలో అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఉదయం 10గంటలకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.1000 ధరావత్తు చెల్లించి పాల్గొనాలన్నారు.

టిడిపి నాయకునికి నివాళి

నల్లమాడ : మండల పరిధిలోని దామవాండ్లపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామ జయరామిరెడ్డి మృతిచెందిండంతో విషయం తెలుసుకున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని రఘునాథ్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు.

నీటి వినియోగంపై అవగాహన

లేపాక్షి : మండల పరిధిలోని సిరివరం సచివాలయంలో నీటి వినియోగంపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జలశక్తి పీడీ తిప్పేస్వామి రైతులు నీటిని ఏఏ పంటలకు ఎలా ఉపయోగిస్తారు.. నీటిని వృథా చేయకుండా ఎలా వినియోగించుకోవాలనే అంశాలపై వివరించారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, రాగి, వేరుశనగ పంటలకు నీటికి ఎలా ఉపయోగించాలో చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది పురుషోత్తం, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, ANANTHAPURAMU
(In the Matter of Obtaining Permission to Sell the Property of the Miner BANDI SIVA SANKAR)
G.W.O.P.No. 58/2022

Between:
Bandi Prathap ...Petitioner
And
Nil ...Respondents

ప్రకటన

పై నెంబరు కేసులో మైనరు బాలుడు అయిన బండి.శివ శంకర్ తరపున వారి తండ్రి బండి.ప్రతాప్ గారు పై కోర్టు నందు మైనరు బాలుని యొక్క ఆస్తిని వారి పోషణకు, విద్యాభివృద్ధికి, కుటుంబ నిర్వహణ ఖర్చుల నిమిత్తం కొరకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మదలచి పై కోర్టు వారి అనుమతి కొరకు అర్జీ దాఖలు చేసి ఉన్నారు. కావున సదరి కేసులో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల స్వతహాగా కానీ, లేదా వకీలు ద్వారా కానీ పై కోర్టు నందు 18-01-2023 వ తేదిన ఉదయం 10:30 గంటలకు హాజరయి ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొన వచ్చును. అట్లు లేని యెడల అర్జీ దారుడు పరమున తీర్మానము చేయబడును.

షెడ్యూలు

Property Situated Within RD of Hindupur And SRD of Kadiri And Within the Limits of Kadiri Municipality Area in Saidapuram (V), Sri Satya Sai District.

Babu	Sy.No:	Extent	H.S	Plot No:
Govt.Dry	146	A.C 2-86 Cents	1.014	28&29
Govt.Dry	152	A.C 6-87 Cents	2.782	

Extent
96.66 Sq.Yards-Full
Bounded by
North: Plot no.28 of Bymuthaka Kalavathi,
South: Remaining Site in Plot no.29 of Momin Ahmmad Basha, & others,
East: 18 Feet Road, **West:** Land of M. Jamsheeda @ Nageema
In Between Measuring
East-West :58 Feet or 17.682 Mtrs
North-South: 15 Feet or 4.576 Mtrs
Total Area 96.66 Sq.Yards-Full
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
J.HONNUR SWAMY
Advocate, Ananthapuramu
K.VEERA NARAYANA
Advocate, Kadiri. Cell:9490477074

విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దాం

సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నూతన గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గుండా కళ్యాణ మండపంలో బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు చెందిన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా వలంటీర్లు, పార్టీని మరింత బలోపేతం చేసేలా కన్వీనర్లు సమిష్టిగా కషి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మదిలో పుట్టిన సలికాలయాలు, కలం నీరు వ్యవస్థ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత దేశంలోనే ఆయనకే దక్కిందన్నారు. పార్టీకి గతంలో ఉన్న బూత్ కమిటీల స్థానాన్ని ఈ కన్వీనర్లు వ్యవస్థ భక్తి చేస్తుందని, పార్టీకి సంబంధించిన ప్రీతి అంకాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత కన్వీకర్లుదేనన్నారు. నిజాలు మాత్రమే ప్రచారం చేస్తూ ప్రజల్ని చైతన్యవంతులను చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన "నియోజకవర్గంగా ధర్మవరాన్ని తీర్చిదిద్దడంలో కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పి.పెద్దిరెడ్డి, బత్తలపల్లి, తాడిమర్రి ఎంపిపిలు గుర్రం వనజ, పాటిల్ భువనేశ్వరరెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్లు బగ్గిరి బయపరెడ్డి, ఆర్వేటి రామాంజనేయులు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, పాల్గొన్నారు.

తలుపుల : మండలానికి నూతనంగా నియమించిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పని చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేస్తున్న నవరత్న పథకాలు అర్హులందరికీ అందించాలన్నారు. కాగా మండలంలోని ఈదలకుంట్లపల్లి పంచాయతీ మడుగుతండాలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ ఆలయానికి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాగభూషణం, ఎస్ఎండి ఇస్మాయిల్, ఎంపిపి మహమ్మద్ రఫీ, మాజీ జెడ్పీ వైస్‌ఛైర్మన్ కులశేఖర్‌రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ డికె బాబు, టోపీ రమణ, ఫయాజ్ అహ్మద్, సుదర్శన్‌రెడ్డి, నరసింహారెడ్డి, షేక్షావలి, పెద్దినాయుడు, కుమారీబాయి, లోకనాథ్‌రెడ్డి, దేవ, ప్రభు, ఫణిశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓబులదేవరచెరువు : గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్లమాడ, అమడుగురు, ఒడిసి మండలాల్లో నూతనంగా ఏర్పాటైన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన నాయకుడు మాట తప్పుని, మడమతిప్పడని నాయకుడు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రం ఎంత కష్టాల్లో ఉన్నా ఏ ఒక్క పథకాన్నీ నిలపకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఇది జీర్ణించుకోలేక టిడిపి దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పర్వీన్ భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, మండల టౌన్ కన్వీనర్ కొళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రాజునాయుడు, మూడు మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, మండలాల నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, వాలంటీర్లు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో చేసి గతం కన్నా మెజారిటీ సీట్లు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పుడాఛైర్మన్, మున్సిపల్ ఛైర్మన్ నాయకులు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

కదిరిటౌన్ : ప్రతిపక్షంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అన్నారు. కదిరి రూరల్ మండలం, కుమ్మరవాండ్లపల్లి స్వర్ణసుధ కళ్యాణ మండపంలో వాలంటీర్లు, నూతన సచివాలయ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షంలో చేసిన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రజల కష్టాలను తీరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర జానపద, సృజనాత్మకత అకాడమీ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ ఇక్బాల్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, సర్పంచి సంధ్య, ఎంపిటీసి జగన్ మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు నాగరాజు యాదవ్, తహశీల్దార్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరి సహకారం అవసరం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ లింగం నిర్మల

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధిని అందరి సహకారం అవసరమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ లింగం నిర్మల అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధి బాటలో నడుస్తోందన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే అందరి సమిష్టి అవసరమన్నారు. కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ ఆస్తి, నీటి పన్నుల వసూళ్లపై త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆస్తి పన్ను రూ.10.6 కోట్లు ఉండగా ఇందులో ప్రభుత్వ భవనాలకు చెందిన పన్నులు రూ.3.91 కోట్లు ఉన్నాయన్నారు. అదేవిధంగా నీటి పన్ను రూ.7.6 కోట్లు ఉన్నట్లు తెలిపారు. 9వ వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు కూడా ఇంటిపట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ పోతులనాగేపల్లి లేఔట్లలో ఈనెల 21న మొక్కలు నాటితే అందులో ఇప్పటికే సగానికిపైగా కనిపించలేదన్నారు. వాటికి రక్షణగా ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఇ సత్యనారాయణ, డిఇ వన్నూర్‌స్వామి, ఆర్ఒ ఆనంద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ లింగం నిర్మల

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'

ప్రజాశక్తి-పరిగి

విద్యాభివృద్ధిలో ఎక్కడా రాజీపడకుండా ప్రయివేట్ రంగానికి దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే శంకరరాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొడిగెనహళ్లి ఎస్సీ కాలనీ, ఆంజనేయస్వామి వీధుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక కెజిబివిలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలని సిఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగాన ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక బీరలింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి అధికారంలో రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఒ సరస్వతి, వ్యవసాయ అధికారిణి విజయభారతి, సర్పంచి లక్ష్మీదేవి శివశంకర్, జడ్పిటిసి శ్రీరాములు, నాయకులు ప్రభాకర్ డివి.రమణ, రఫిక్, శ్రీరామప్ప, పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

అమరాపురం : ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని హేమావతిలో సర్పంచి తిప్పేస్వామి అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపిపి లలితమ్మ, కృష్ణమూర్తి, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ నళిని రంగేగౌడ్, డైరెక్టర్ వీరక్యాతప్ప, ఎంపిడిఒ మూనిస్వామి, పంచాయతీ కార్యదర్శి నరేష్‌బాబు, ఎంపిటిసిలు జయరామ్, ఆలయ కమిటీ ఛైర్మన్ మంజునాథ్, సింగిల్‌విండో అధ్యక్షులు చిక్కన్న, సీనియర్ నాయకులు గోవిందరాయప్ప, శ్రీనివాసంరెడ్డి, మంజున్నాథ్ పాల్గొన్నారు.

ఉచిత అంబులెన్సు అందజేత

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

హిందూపురం : విజన్ ఇన్ఫో ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రికి ఫౌండేషన్ ఛైర్మన్, దంతవైద్య నిపుణురాలు డాక్టర్ రేణు చందన గురువారం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రికి వచ్చే పేదల సౌకర్యార్థం అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనం డీజిల్ ఖర్చు, డ్రైవర్ నామమాత్రంగా బత్తా ఇస్తే చాలన్నారు. అంబులెన్స్ కావాల్సిన వారు ఫోన్.. 81510 81085ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్, డాక్టర్ రేణు చందన, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగిరెడ్డి, మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కేశవులు, టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వెంకటరమణ, ఓపీడీఆర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి శ్రీరామ్ పరామర్శ

బత్తలపల్లి : మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో మృతిచెందిన టిడిపి కార్యకర్త పోత్తూరి వెంకటేష్ కుటుంబాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరామర్శిచారు. ఈమేరకు గురువారం గ్రామానికి చేరుకున్న ఆయన వెంకటేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అండగా ఉంటానని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ నారాయణరెడ్డి తదితరులు వున్నారు.

తెలుగు యువత కార్యదర్శిగా సుధాకర్

బుక్కపట్నం : హిందూపురం పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శిగా మండల పరిధిలోని లింగప్పగారిపల్లి గ్రామానికి చెందిన బళ్లారి సుధాకర్ నియమిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో తెలుగు యువత కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరాం చిన్నబాబు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు బాబ్జాన్, మండల కన్వీనర్ మల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

'జగనన్న భూహక్కు రక్ష'పై అవగాహన

ఓబులదేవరచెరువు : జగనన్న భూ హక్కు, భూరక్ష పథకంపై మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆర్డీవో భాగ్యరేఖ రీసర్వే చేసే సయంలో ఏలా వ్యవహరించాలి, రైతులతో పరస్పర సంబంధాలు, ప్రజల సహకారం వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఓడిసి తహశీల్దార్ శ్రీధర్, నల్లమాడ, గోరంట్ల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్ జాకీర్ హుస్సేన్, మండల సర్వేయర్ వినోద్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐలు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీమా అందజేత

బత్తలపల్లి : మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో గురువారం గుండెపోటుతో మృతిచెందిన పొత్తూరి వెంకటేష్ కుటుంబానికి ఎంపీపీ గుర్రం వనజ వైఎస్ఆర్ బీమా తక్షణసాయంగా రూ.10వేలు అందించారు. ముందుగా విషయం తెలుసుకున్న ఎంపిపి మృతునికి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

హిందూపురం : పట్టణంలోని బైపాస్ రోడ్ రిలియన్స్ పెట్రోల్ పక్కన ఏర్పాటు చేసిన రోబోటిక్ అనిమల్స్ ఎగ్జిబిషన్‌ను మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఎగ్జిబిషన్‌కి వచ్చే వారికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎగ్జిబిషన్‌లో చిన్నారులు, పెద్దలకు అటవీడుపుకు అవసరమైన అన్నిరకాల ఏర్పాట్లు చేయడంతో పాటు వివిధ రకాల జంతు ప్రతిమలు, ఇతర త్రీడీ చిత్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలాలను వినియోగంలోకి తీసుకొస్తాం

ప్రజాశక్తి : స్థానిక డిపో పరిధిలోని ఆర్టీసీ స్థలాలను వినియోగంలోకి తీసుకొస్తామని ప్రజా రవాణా అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. ఈమేరకు గురువారం స్థానిక డిపో మేనేజర్ కార్యాలయంలో వ్యాపారులతో సమావేశం నిర్వహించి టెండర్ల విషయమై చర్చించారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ బి.మైనోద్దీన్, అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్, వ్యాపారులు సురేష్, సాదిక్‌అలీ, కౌన్సిలర్ నూరుల్లా, వి.పి.నారాయణస్వామి, డి.శ్రీనివాసులు, ఓబుళరెడ్డి, కె.వి.రమణ, కలీముల్లా, యాదాలం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినియోగంలోకి టిబి నిర్ధారణ యంత్రం

హిందూపురం : నిరుపయోగంగా ఉన్న స్థానిక జిల్లా అసుపత్రి ఆవరణలోని టిబి యూనిట్‌లో సిబి ఎన్ఎన్ఎంటి యంత్రాన్ని దాతల సహకారంలో వినియోగంలోకి తీసుకొచ్చారు. టిబి యూనిట్ అధికారి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కొంతమంది ప్రయివేటు వైద్యులకు వివరించడంతో వారు స్పందించి బ్యాటరీ మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా బిటి అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎన్ఎంటి యంత్రంతో టిబి వ్యాధి నిర్ధారణతో పాటుగా వ్యాధి తీవ్రత ఎంత ఉందో నిర్ధారించవచ్చున్నారు. దీంతోపాటు టిబి గడ్డలు ఉన్న వారికి చీము, వెన్నెముకలో టిబి ఉన్నది లేనిది కూడా వెన్నుముకలో నీరు తీసి నిర్ధారణ పరీక్షలు చేస్తామన్నారు. ఈనేపథ్యంలో రెండేళ్లుగా మిషన్ ఉపయోగంలో లేకపోవడంతో పరీక్షల అనంతపురం, బత్తలపల్లి ఆర్‌డిటి అసుపత్రితో పాటు బెంగుళూరుకు పోవాల్సి వచ్చేదన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కేశవులు, డాక్టర్ వెంకటరమణ, వైద్యులు రోహిల్, భాస్కర్‌రెడ్డి, ఓపీడీఆర్ శ్రీనివాసులు, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

హిందూపురం : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మారుతీశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిడిఒ నరేంద్ర, ఎంఇఒ గంగప్పల యుటిఎఫ్ తయారు చేసిన డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా డైరీ, క్యాలెండర్లు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరమన్నారు. కాగా విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ ఎనలేని పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు బాబు, సహాధ్యక్షురాలు సీతాలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్ మారుతి, మండల అధ్యక్షులు ఆంజనేయులు, మండల కార్యదర్శి గణేష్, నాయకులు గంగిరెడ్డి, హుసేన్‌పీరా, ప్రభాకర్, చెన్నకేశవులు, మసీవుల్లా, చలపతి, చంద్ర, ముత్యాలప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కొడుకును కడతేర్చిన తండ్రి అరెస్టు : డీఎస్పీ

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హుస్సేన్‌పీరా

పెనుకొండ : పట్టణ సమీపంలోని అటవీ ప్రాంతంలో భార్యపై అనుమానంతో కన్న కొడుకును కడతేర్చిన తండ్రిని ఎట్టకేలకూ అరెస్టు చేసినట్లు డీఎస్పీ హుస్సేన్‌పీరా తెలిపారు. ఈమేరకు గురువారం సాయంత్రం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ రామగిరి మండలానికి చెందిన ఎరికల గంగరాజుకు మూడేళ్ల క్రితం మడకశిర మండలం శివాపురంలో నివాసం ఉన్న ఎరుకల నాగరాజు, లక్ష్మమ్మ మొదటి కుమార్తె కవితతో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు వికాస్ ఉన్నాడు. సుమారు సంవత్సరం వరకు రామగిరిలోనే భార్యతో కాపురం ఉన్నాడు. ఆ సమయంలో తన భార్య సరిగా మాట్లాడేది కాదని అనుమానం పెంచుకుని తరచూ గొడవ పడేవాడు. ఇందులో భాగంగా కుమారుడు వికాస్ తనకు పుట్టలేదని వాదిస్తూ ఉండేవాడు. ఈనేపథ్యంలో ఎలాగైనా వికాస్‌ని చంపేయాలని భావించిన గంగరాజు ఈనెల 20న తన భార్య పుట్టింటికి వెళ్ల కుమారుడిని తన మోటార్ సైకిల్‌పై తీసుకుని పెనుకొండ ఫారెస్ట్ ఏరియా ఉలవల గుట్ట వద్దకు వచ్చి గొంతు నులిపి చెట్ల పొదల్లో పడేసి వెళ్లాడు. కొడుకును తానే చంపినట్లు ఈనెల 27న అన్న రవికి చెప్పాడు. ఆయన విషయాన్ని గంగరాజు భార్య కవితకు చెప్పాడు. వెంటనే ఆమె పెనుకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈనేపథ్యంలో నిందితుడు గంగరాజు గురువారం మధ్యాహ్నం రామగిరి నుండి ఎన్ఎస్‌గేట్‌కు వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర, గోరంట్ల సీఐలు, పెనుకొండ ఎస్ఐ రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ముదిగుబ్బ : కర్ణాటక నుంచి అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని ముదిగుబ్బ పోలీసులు చేజింగ్ చేసి పట్టుకున్నారు. ఎస్ఐ హేమంత్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు... అనంతపురానికి చెందిన చిన్న కుళ్లాయప్ప, మర్తాడు గ్రామానికి చెందిన రంగయ్య కర్ణాటక నుంచి మద్యం తీసుకొచ్చి మర్తాడు తదితర ప్రాంతాలో అధిక ధరకు అమ్ముతుండేవారు. ఇందులో భాగంగానే గురువారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా సుమారు రూ.50వేల విలువజేసే మద్యాన్ని 13 అట్టపెట్టెల్లో నింపి కారులో రవాణా చేస్తుండగా తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించారు. గమణించిన పోలీసులు వెంబడించి కారులోని మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కారును సీజ్ చేశామన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆలయంలో చోరీ

హిందూపురం : పట్టణంలోని సూరప్ప కట్ట కింద ఉన్న దుర్గా మల్లేశ్వరి ఆలయంలో గుర్తు తెలియని వారు తాళం పగలగొట్టి చోరీకి పాల్పడిన సంఘన గురువారం వెలుగు చూసింది. ఈ చోరీలో ఆరు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి చోరీకి గురైంది. అదేవిధంగా అయ్యప్పస్వామి ఆలయంలో మాలధారణలో ఉన్న స్వాముల వద్ద నుండి మూడు సెల్‌ఫోన్లు చోరీ జరిగాయి. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు రెండవ స్టేషన్ పోలీస్ అధికారి తెలిపారు.

సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతున్న చౌడప్ప

చిలమత్తూరు : మండలంలోని చేనేపల్లి గ్రామానికి చెందిన వైసిపి వార్డు మెంబర్ చౌడప్ప సెల్ఫీ వీడియో తీసుకుని పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. చౌడప్ప తల్లి సునందమ్మ తెలిపిన వివరాల మేరకు.. తమ ఆడ బిడ్డ ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్ల విషయంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. అంతేగాకుండా ఎస్ఐ అసభ్యంగా, దురుసుగా ప్రవర్ధించాడని వాపోయింది. అలాగే తన కుమారుడు ఎమ్మెల్సీ వర్గానికి వ్యతిరేకంగా మధుమతిరెడ్డి వర్గంలో ఉంటున్నాడని కక్షగట్టి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ వర్గీయులు, పోలీసుల వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు బాధితుడు సెల్ఫీలో పేర్కొన్నాడు. అయితే స్థానికులు వెంటనే చిలమత్తూరు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందుపురం ఆసుపత్రికి, అక్కడి నుంచి బెంగుళూరుకి తరలించారు.

బంగారు దుకాణాల్లో కర్ణాటక పోలీసుల సోదాలు

హిందూపురం : పట్టణంలోని మూడు బంగారు దుకాణాల్లో కర్నాటకు చెందిన పోలీసులు గురువారం సోదాలు నిర్వహించారు. కర్నాటకలో చోరీ చేసిన బంగారాన్ని హిందూపురంలో విక్రయించారన్న ఫిర్యాదుతో పట్టణంలోని మైయిన్ బజారులో ఉన్న బంగారు దుకాణాలపై సోదాలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బంగారు వ్యాపారుల సంఘం అధ్యక్షులు నంబూరి శంకర్‌తో వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న బంగారు వ్యాపారులు దుకాణాలను మూసివేసి వెళ్లడం కనిపించింది.

ఉర్దూ పాఠశాల తనిఖీ

కొత్తచెరువు : మండల కేంద్రంలోని ముస్లిం కాలనీ వద్ద ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలను మానవ హక్కుల సంఘం, ముస్లిం మైనార్టీ జిల్లా ఛైర్మన్ మహబూబ్‌బాషా, జిల్లా వర్కింగ్ కమిటీ ఛైర్మన్ పాపన్న గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు సదుపాయాలను సక్రమంగా అందుతున్నాయా.. లేదా.. అని పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కండక్టర్ కుళ్లాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కఠినంగా ప్లాస్టిక్ నిషేధం అమలు

హిందూపురం : పురపాలక సంఘం వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ డిఎన్ ఇంద్రజ అన్నారు. పర్యావరణ సెక్రటరీలు గురువారం పట్టణంలో రెండు బృందాలుగా ఏర్పడి విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఓ ట్రాన్స్‌పోర్టు వద్ద సుమారు 2టన్నుల నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇకపై పురపాలక సంఘం వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు అమ్మితే జరిమానాలు విధిస్తామన్నారు. ఇకపై రోజూ పట్టణంలో అధికారులు దాడులు నిర్వహిస్తారన్నారు. ఒకసారి పట్టుబడితే సాధారణ జరిమానా, రెండోసారి పట్టుబడితే పెద్దఎత్తున జరిమానా విధించడంతోపాటు పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యదర్శులు శశి, షబ్బీర్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తకు 'చిలకం' ఆర్థికసాయం



కార్యకర్తకు ఆర్థికసాయం అందిస్తున్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి

ధర్మవరం టౌన్ : పట్టణంలోని సత్యసాయి నగర్‌కు చెందిన జనసేన పార్టీ కార్యకర్త, చేనేత కార్మికుడు పోతిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డికి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. శ్రీనాథ్‌రెడ్డి ఇటీవల మగ్గం ఎత్తుకొస్తుండగా ప్రమాదవశాత్తు కిందకు పడి కాలు విరిగింది. విషయం తెలుసుకున్న మధుసూదన్ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, రూరల్ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు పేరూరు శ్రీనివాసులు, నాయకులు బండ్లచంద్రశేఖర్, దాడితోట కృష్ణయ్య, కాశీం, సంజీవ పాల్గొన్నారు.